క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



వేలేరు : మండల కేంద్రంలోని తెలంగాణ ఆటో యూనియన్ నూతన కమిటీని శుక్రవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మునిగ డప సంపత్, ఉపాధ్యక్షుడిగా అజ్జుమీయా, కార్యదర్శిగా సలీం, కోశాధికారిగా మునిగడప కిరణ్, సలహదారులుగా రమేశ్, చారి ఎన్నిక య్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఎస్సై సురేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వారితో గణేశ్ మం డపాల నిర్వహకులు, డీజే యాజమానులకు ఎస్సై పలు సూచనలు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాం తాల్లో ఈనెల 31న విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమ కొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. హనుమకొండ చౌరస్తా, కాకాజీ కాలనీ, బస్టాం డ్ రోడ్డు, అలంకార్ జంక్షన్, గాంధీనగర్, టైలర్ స్ట్రీట్ ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు ఓరియంటేషన్ ప్రోగ్రాం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ లోని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశాలు పొందిన విద్యార్థినులకు ఈనెల 31న ఉదయం పరిపా లన భవనంలోని సెనెట్ హాల్‌లో ఓరియంటే షన్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ విశాల మహేందర్ తెలిపారు.

రేపు కార్యవర్గం ఎన్నిక

హన్మకొండ కల్చరల్: జిల్లా నాటక సమాజాల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక కార్యక్ర మాన్ని ఆదివారం ఉదయం వరంగల్ పోతన విజ్ఞానపీఠంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు ఆకుల సదానందం, కార్యదర్శి కాజీపేట తిరుమ లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రంగస్థల కళాకారులు ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు.

విద్యార్థులకు బృందగీతాల పోటీలు

విద్యారణ్యపురి: భారత వికాస్ పరిషత్ (బీవీపీ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2వ తేదీన ఉదయం హనుమకొండలోని సామ జగన్మో హన్ స్మారక భవనంలో విద్యార్థులకు బృంద గీతాల పోటీలు నిర్వహించనున్నట్లు బీవీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సుధీకర్‌కుమార్, జిల్లా జనరల్ సెక్రటరీ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముగింపు కార్యక్ర మంలో అదేరోజు సాయంత్రం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా సెన్సార్ బోర్డు సభ్యుడు నాగేశ్వర్, వాసవి క్లబ్ వరంగల్ సెక్ర టరీ వీరన్న హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవీపీ సెక్రటరీ వెంకటరెడ్డి, ఎన్‌జీఎస్‌సీ కన్వీనర్ కమలా మనోహర్ పాల్గొంటారని వివరించారు.

ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగాధిపతికి సన్మానం

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలుగు విభాగం అధిపతిగా డాక్టర్ కర్రె సదాశివ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సదాశివ్‌ను పలువురు అధ్యా పకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు మామిడి లిం గయ్య, చిర్ర రాజు, చింతం ప్రవీణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పుల్లా రమేశ్, అంజన్‌రావు, కరుణాకర్‌రావు, ఫిరోజ్‌పాషా, తాళ్లపెల్లి సం జీవ, నాగయ్య, శ్రీలత, మౌనిక, జ్యోత్స్న, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో కారు డ్రైవర్ హల్‌చల్

వరంగల్ క్రైం: సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూశాయంపేటలో మద్యం మత్తు లో కారు నడుపుతూ ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. ఇష్టారాజ్యంగా నడపడంతో పాటు రోడ్డు పక్కన నిలిపిఉన్న ద్విచక్ర వాహనాలను ఢీకొట్టినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఓ వృద్ధు డికి తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం. ఆ కారును పోలీసులు స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించినట్లు తెలిసింది. ఈ సంఘ టనపై ఎవరు ఫిర్యాదు చేయలేదని సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

ఆజంజాహి రిటైర్డ్ కార్మికుడి మృతి

ఖిలా వరంగల్: వరంగల్ ఆజంజాహి మిల్ రిటైర్డ్ కార్మికుడు రంగశాయిపేటకు చెందిన దారబోయిన సమ్మయ్య శుక్రవారం మృతి చెం దారు. ఆయన మృతదేహం వద్ద వలంటరీ రిటైర్డ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, చంద్రమౌళి, రాజలింగం నివాళులర్పించారు.

అభివృద్ధి కోసం ఇళ్లను వదులుకున్నాం

- నష్టపరిహారం ఇస్తామని గత ప్రభుత్వం మొండి చెయ్యి చూపింది..
- అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్నాం
- పస్తుత ప్రభుత్వం ఆదుకోవాలి
- రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితుల మొర

నడికూడ : 'మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లేం దుకు రవాణా సౌకర్యం మెరుగుపరుస్తాం.. డబుల్ రోడ్డు నిర్మించి గ్రామాలను అభివృద్ధి చేస్తాం.. కానీ రోడ్డు విస్తరణలో మీ ఇళ్లు కోల్పోవాల్సి వస్తుంది. ప్రభుత్వం నుంచి ఇంటి స్థలం, నష్టపరిహారం ఇప్పి స్తాం. మళ్లీ ఇళ్లు కట్టుకోండి' అని అధికారులు అప్పటి ప్రజాప్రతినిధులు నమ్మబలికి మా బతుకును ఏటూ కాకుండా చేశారని రోడ్డు విస్తరణ పనుల్లో ఇళ్లు కోల్పోయిన బాధితులు మొర పెట్టుకు న్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి న్యాయం చేయాలని కోరారు.

విషయం ఏమిటంటే..?

మండల కేంద్రం అభివృద్ధిలో భాగంగా ధర్మారం గ్రామం నుంచి నడికూడ, పులిగిల్ల వరకు పీజీఎస్‌వై ద్వారా రూ.4కోట్ల 97 లక్షల వ్యయంతో నూతనం గా డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. నడి కూడ బస్టాండ్ నుంచి గొల్లపల్లి వరకు అధనంగా సీడీపీ నిధులతో డివైడర్‌తో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఉండేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిం చారు. నడికూడ మండలంగా ఏర్పడిన తర్వాత వివిధ గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించడంతో 12 ఫీట్ల పాత రోడ్డుతో నిత్యం ప్రమాదాలు జరుతు న్నాయని అధికారులు గుర్తించారు. దీంతో ప్రభు త్వానికి నివేదిక పంపించగా 50 ఫీట్లతో రోడ్డు విస్త రణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నుంచి ఆదేశా లు జారీ అయ్యాయి.



ఇళ్లను తొలగించి నూతనంగా నిర్మించిన డబుల్‌రోడ్డు

52 మంది స్థానికులకు నష్టం

రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మండల కేంద్రం లో 52 మంది స్థానికులు ఇళ్లు కోల్పోతున్నట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతో అప్పటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రభుత్వం తరుపున ఆదు కుని నష్టపరిహారం చెల్లిస్తామని భరోసా కల్పిం చారు. పూర్తిగా ఇళ్లు కోల్పోతున్న వారికి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం చేపడుతామని, మిగ తావారికి రూ.5 లక్షలు నగదు అందిస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు ఇళ్లు మంజూరైనట్లు పత్రాలు కూడా పంపిణీ చేయడంతో గ్రామస్తులు రోడ్డు విస్త రణ పనులకు సహకరించారు. కాగా అందులో కొం తమంది బాధితులు అప్పులు తెచ్చి ఇళ్లు నిర్మించు కోగా, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఇళ్లు నిర్మించుకున్న బాధితులకు సంబంధించిన ఎంబీ రికార్డు కూడా పూర్తి చేశారు. ఇంతలో ఎన్నికలు రావ డంతో లబ్ధిదారులకు రావాల్సిన నష్టపరిహారం నిలిచిపోయింది. ప్రభుత్వంతో పాటు అధికారులు మారడంతో ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం ఇప్పటికీ రాలేదని పలువురు బాధితులు



రోడ్డు విస్తరణలో కోల్పోయిన ఇళ్లు

వాపోతున్నారు. ఇటీవల కొంతమంది బాధితులు ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి దృష్టికి తీసుకె ళ్లినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం తమ ఇళ్లను త్యాగం చేసినామని, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బాధితు లు ఆగ్రహిస్తున్నారు. పలుమార్లు అధికారులను విన్నవించినా స్పందించడం లేదని వాపోతున్నారు. మండల అభివృద్ధి కోసం ఆలోచించి తమ గూడును కోల్పోయాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికై నా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పందించి తమకు నాయ్యం చేయాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

వడ్డీ కట్టలేక పోతున్నా



మండల అభివృద్ధి కోసం రోడ్డు వేస్తున్నామని అధికారుల, ప్రజాప్రతినిధు లు చెప్పారు. రోడ్డు విస్తర ణలో ఇళ్లు పూర్తిగా తీసేస్తా మని, నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పారు. కానీ ఇప్పటి వరకు చెల్లించలేదు. ఉన్నస్థలం లో అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్నాం. అప్పు లకు వడ్డీలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం, అధికారులు ఇచ్చిన మాట ప్రకారం నష్టప రిహారం చెల్లించి ఆదుకోవాలి.

- సొంగ వెంకటనర్సు, నడికూడ

ఊరి కోసం అప్పులపాలయ్యాం



కొత్తగా ఏర్పడిన మండ లం కావడంతో అభివృద్ధి చెందాలని ఆశ పడినాం. రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్నప్పటికీ ప్రభు త్వం ఆదుకుంటుందనే భరోసాతో కష్టపడి కట్టుకున్న ఇంటిని కూల్చేశాం. అప్పు చేసి మళ్లీ ఇంటిని నిర్మించుకున్నాం. కానీ ఇప్ప టికీ ఒక్కరూపాయి ప్రభుత్వం నుంచి రాలేదు. అప్పులు ఇచ్చిన వాళ్లు ఇంటి చుట్టు తిరుగుతుంటే ముఖం చూపించలేకపోతు న్నాం. అధికారులను, పాలకులను నమ్మి ఇబ్బందుల్లో పడ్డాం. ఇప్పటి ప్రభుత్వమైనా కరుణించాలి.

- చిన్న వెంకటనర్సు, నడికూడ

లింగవివక్షను రూపుమాపాలి



నడికూడ : మండలంలోని వరికోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సర్వో దయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో లింగ వివక్షపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆర్గనైజేషన్ సభ్యులు మాట్లాడుతూ.. మహిళ సాధికారత కోసం ప్రతిఒక్కరూ ముం దుకు రావాలని కోరారు. సమాజంలో మహిళా సమానత్వం కోసం పాటుపడే వ్యవస్థలను నిర్మించుకోవాలని, స్త్రీ, పురుషులను సమానం గా చూడాలన్నారు. బాలికలకు అన్నిరంగాల్లో సమానంగా అవకాశాలు కల్పించాలని అన్నారు. గుడ్ టచింగ్–బ్యాడ్ టచింగ్‌పై అవ గాహన కల్పించారు. అనంతరం బాలల పరిర క్షణ కమిటీని ఏర్పాటు చేశారు.

నిబంధనలు పాటించాలి



ఆత్మకూరు : రానున్న గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని ఎస్సై పరమేశ్వర్ సూచించారు. మండల కేం ద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం గణపతి ఉత్సవాల కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. నిర్వా హకులు సమన్వయంతో ఉత్సవాలను విజయ వంతం చేయాలని కోరారు.

వికసిత్ భారత్ బీజేపీతోనే సాధ్యం

- రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడ్డి

శాయంపేట : విశ్వ గురువుగా భారత్ మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావాలన్నా బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుప ట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్య క్రమం చేపట్టగా ఆమె హాజరై మాట్లాడారు. అవినీతికి ఆస్కారం లేకుండా, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చే బీజేపీకి మరింత బలాన్ని చేకూ ర్చేందుకు పార్టీ సభ్యత్వ నమోదు 2024 ప్రారంభిం చినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు కోసం 8800002024 నంబర్‌కు ఫోన్‌చేసి వచ్చే లింకు ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం కీర్తిరెడ్డి జన్మదినం సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేయించారు. నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా



మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, మండల అధ్య క్షుడు గడ్డం రమేశ్, ప్రధానకార్యదర్శులు నరహర శెట్టి రామకృష్ణ, మామిడి విజయ్, నాయకులు ఉప్పు రాజు, కానుగుల నాగరాజు, సత్యనారాయ ణ, సురేశ్, రమణారెడ్డి, శ్రీకాంత్, విద్యాసాగర్, దేవ రాజ్, సుమన్, నవీన్, రాకేశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తిరు పతి రెడ్డి పాల్గొన్నారు.

పోస్టల్ సేవలను వినియోగించుకోవాలి

శాయంపేట : గ్రామంలోని ప్రతీ గడపకు పోస్టాఫీస్ సేవలు అందిస్తున్నట్లు ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ మారపల్లి క్రాంతికు మార్, రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్ సముద్రాల లింగ మూర్తి తెలిపారు. శాయంపేట గ్రామపంచాయతీ ఆవరణలో పోస్టల్ సేవలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లా డారు. భవిష్యత్ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా 24 గంటలు పోస్టల్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో పిల్లల భవిష్యత్ ఉపయోగాలకు, చదువులకు, వివాహాలకు, హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ లాంటి అనేక బీమా పాలసీలను అందిస్తున్నామని



అవగాహన సదస్సుకు హాజరైన గ్రామస్తులు

అన్నారు. కేవలం రూ.555తో 10లక్షల ప్రమాద బీమా, రూ.755తో 15 లక్షల ప్రమాదబీమా అం దిస్తున్నట్లు తెలిపారు. ఈ పాలసీలను ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

ఉమ్మడి సర్వీస్‌రూల్స్ అమలు చేయాలి

- టీపీటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి

కమలాపూర్ : ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్‌రూ ల్స్‌ను వెంటనే రూపొందించి అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీ ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేశ్ డిమాండ్ చేశారు. కమలాపూర్, శ్రీరాములపల్లి, శనిగరం, ఉప్పల్, భీంపల్లి గ్రామాల్లోని ఉన్నత, ప్రాథమిక పాఠశాల ల్లోని ఉపాధ్యాయులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్య లపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కోర్టు పరిధిలోని సాంకేతిక సమస్యలను పరిష్కరిం చి ఎంఈఓ, జూనియర్ లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠ శాలలకు హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి డీఈడీ తో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్‌జీటీ ఉపాధ్యా



మాట్లాడుతున్న నన్నెబోయిన తిరుపతి

యులకు కూడా పదోన్నతలు కల్పించడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రఘుపతి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు శ్రీరామాం జనేయులు, రమేశ్, రాజు, వెంకటేశ్వర్లు, భిక్షపతి తో పాటు తదితరులు పాల్గొనారు.

ప్రతిఒక్కరూ అమ్మపేరుతో మొక్కలు నాటాలి

- మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ

పరకాల : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ అమ్మపేరుతో చెట్టునాటాలని పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ పెద్ది కె.వెంక టనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం కామారె డ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నాటుదాం ఒక చెట్టు..అమ్మ పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ అన్నారు. రాబోయే తరానికి ఆక్సిజన్ అందాలంటే ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్ర మంలో పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు,



మొక్క నాటుతున్న వెంకటనారాయణ

పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు భిక్షపతి, గ్రామస్తులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గ్రామంలో వంగర పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్ర వారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వైద్యాధికారి డాక్టర్ రహమాన్, రుబీనా గ్రామంలోని వృద్ధులకు బీపీ, షుగర్ టెస్టులు నిర్వ హించారు. జ్వర పీడితులకు డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించారు. సుమారు 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ రహమాన్ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దోమకాటుకు గురికాకుండా చూసుకోవాలన్నారు.

అటెన్షన్ ప్లీజ్



వీధిలైట్లు వెలగడం లేదు

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో వీధిలైట్లు వెలగడం లేదు. దీంతో వీధులన్నీ చికటిమయంగా మారాయి. మూడు నెలలుగా ఎవరూ పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా పట్టించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- ఐనవోలు

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
రవి, పంచాయతీ కార్యదర్శి
ఫోన్‌నంబర్ : 89198 63564

యువతి అదృశ్యం

ఆత్మకూరు : యువతి అదృశ్యమైన సంఘటన మం డల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివ రాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన తెప్పలి విజయలక్ష్మి ఇంట్లో ఉండగా తల్లిదండ్రులు వరంగల్‌లోని ఓ ఆలయానికి వెళ్లారు. తిరిగివచ్చే సరికి విజయలక్ష్మి కనిపించలేదు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

8 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



ఐనవోలు : అక్రమం గా ఇసుక తర లిస్తున్న 6 ట్రాక్టర్లు, ఫిల్టర్ చేస్తున్న మరో రెండు ట్రాక్ట ర్లను పట్టుకున్నట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. నందనం ఆకేరు వాగులో ఇసుక తవ్వి అక్రమంగా రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి గురువారం దాడులు నిర్వహించినట్లు తెలిపారు. మట్టిని ఇసుకగా ఫిల్టర్ చేస్తున్న రెండు ట్రాక్టర్లు, ఇసుక రవాణా చేస్తున్న మరో ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకన్నట్లు పేర్కొన్నారు. కాగా శుక్రవారం ట్రాక్టర్ల ఓనర్లు, డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అనుమతి లేకుండా ఇసుక తవ్వకాలు, రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

హెల్ప్‌డెస్క్‌కు దరఖాస్తుల వెల్లువ

శాయంపేట : రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ వర్తించని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌కు శుక్రవారం రైతులు దరఖాస్తులు అందించారు. ఇప్పటి వరకు సుమారు 360 దరఖాస్తులు వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి గంగాజమున తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. కాగా రుణమాఫీ వర్తించని రైతులు అందిస్తున్న దరఖాస్తులతో రైతు వేదిక ప్రాంగణం కిటకిటలాడుతోంది.



దరఖాస్తులు అందజేస్తున్న రైతులు

ఇంకుడుగుంతల నిర్మాణాలకు బిల్లులు చెల్లించండి

- గ్రామసభలో పలువురి ఆందోళన

శాయంపేట : మండల కేంద్రంలోని గ్రామపం చాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉపాధి హామీ పనులపై జరిగిన గ్రామసభలో తనిఖీ బృం దానికి పలువురు ప్రశ్నల వర్షం కురిపించారు. 2019లో నిర్మించుకున్న ఇంకుడుగుంతల నిర్మా ణాలకు ఇప్పటికీ బిల్లులు చెల్లించలేదని మాజీ వార్డు సభ్యుడు చక్రపాణి గ్రామసభలో పాల్గొన్న అధికారులను నిలదీశారు. సామాజికి తనిఖీ బృం దం మొదటగా రికార్డులను పరిశీలించి ఉపాధి పను ల్లో జరిగిన పొరపాట్లను చదివి వినిపించారు. బాధ్యుల నుంచి వివరణ తీసుకున్నారు. ఇంకుడు గుంతల బిల్లుల చెల్లింపు విషయమై మాజీ వార్డు సభ్యుడు చక్రపాణి ప్రశ్నించడంతో ఏపీఓ కీర్తిఅనిత జోక్యం చేసుకుని జిల్లాలు మారడం వలన టెక్నికల్ సమస్య తలెత్తిందని, ఇంకుడుగుంతల పేమెంట్ జరగలేదని వివరించారు. టెక్నికల్ సమస్య పరిష్కారం కాగానే బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. శ్మశాన వాటికలో నాటిన మొక్కలు చనిపోయా



జాబ్‌కార్డులు అందజేస్తున్న ఏపీఓ అనిత

యని, వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటిస్తామని తెలిపారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా జాబ్ కార్డు ఇవ్వడం లేదని సామాజిక తనిఖీ సభ్యుల దృ ష్టికి దైనంపల్లి సదానందం తీసుకెళ్లడంతో టీం సభ్యులు ఏపీఓ తెలిపారు. స్పందించిన ఆమె వెం టనే జాబ్‌కార్డు తయారు చేయించి గ్రామసభలో అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహ సీల్దార్ ప్రభావతి, ఏపీఓ కీర్తిఅనిత, సోషల్ ఆడిట్ డీఆర్‌పీ కుమార్, పంచాయతీ కార్యదర్శి రత్నాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ సదయ్య పాల్గొన్నారు.

దామేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

దామెర : మండల కేంద్రంలోని దామేశ్వ రాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకుడు నాగిళ్ల రాజుశర్మ వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం నిర్వహించిన కార్యక్రమా ల్లో భాగంగా పార్వతి అమ్మవారికి తీరొక్క రంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం కుంకమాభి షేకం నిర్వహించి ధూపదీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సహస్రనామ పారాయణం పఠించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో శివం ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి, గండ్రకోట రాజయ్య, గంగిడి శ్రీధర్‌రెడ్డి, పోల్సాని శ్రీనివాస్‌రెడ్డి, కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి, అనిల్‌రెడ్డి, సురేష్, మహిళలు పాల్గొన్నారు.



ప్రత్యేకాలంకరణలో పార్వతి అమ్మవారు

బ్రహ్మోత్సవాలకు పోటెత్తిన భక్తులు



అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలో భక్తులు

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం గట్లనర్సిం గాపూర్ గుట్టపై వెలసిన లక్కాకులమ్మ జాతర బ్రహ్మోత్సాలు శుక్రవారంతో ముగిసాయి. చివరి రోజు అమ్మవారికి అలంకరణ, అష్టోత్తర సహస్ర నామార్చనలు, ప్రత్యేక ముడుపుల సమర్పణ, తీర్థ ప్రసాద వితరణ చేపట్టినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. కాగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలపై గుట్టవద్దకు చెరుకొని సుమారు 100 మీటర్ల ఎత్తులో ఉన్న అమ్మవారిని దర్శించుకొని భక్తి భావాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యుల మంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మ వారిని వేడుకున్నారు. భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. స్థానిక పోలీసులు బం దోబస్తు నిర్వహించారు. ఆలయ అర్చకులు, దేవ స్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, ఇతరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్. రమేష్ (S.R): 9441557565 (ఎల్కతుర్తి)
కె. సుధాకర్ (A.C.O): 9177258410 (హన్మకొండ)